www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 29 డిసెంబర్ 2022

5



సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలకు గొల్లవిల్లి బాలికలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

కేరళ రాష్ట్రం కొట్టాయం జిల్లా పవన ఆత్మన్‌లో జరుగుతున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీల్లో గొల్లవిల్లి వాలీబాల్ క్లబ్‌కు చెందిన బివిసి ఇంజినీరింగ్ విద్యార్థినులు కడిమి లక్ష్మీ మానస, చిక్కం కనకమహాలక్ష్మి ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఎంపిపి దంగేటి అచ్యుతజానకి, జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, హెచ్‌ఎం ఎల్.రాణి, పిఎంసి చైర్మన్ దోనిపాటి రమావెంకటరమణ, జిల్లా వాలీబాల్ సభ్యులు అరిగెల నరేష్ హర్షం వ్యక్తం చేశారు. శిక్షణ ఇచ్చిన పీడీ ఫణీంద్రకుమార్, పిఇటి విజయభాస్కర్‌లనూ వారు అభినందించారు.



మానస, కనకమహాలక్ష్మి

అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ఆదేశం

ప్రజాశక్తి - అమలాపురం

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులను సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన పౌరహక్కుల రక్షణ, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం అమలు, పిసిఆర్, పిఒఎ యాక్ట్‌పై జిల్లా అప్రమత్తత, పర్యవేక్షణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. కేసుల పరిష్కార పురోగతి, కేసుల నమోదు, నిందితుల అరెస్టు, ఎఫ్‌ఐఆర్, ఛార్జిషీట్ల దాఖలు, నష్ట పరిహారాలు చెల్లింపు, వైద్య, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ వంటి వాటిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయ, పోలీసు, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిజమైన బాధితులకు న్యాయం జరిగినప్పుడే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం నెరవేరుతుందన్నారు. కేసుల సత్వర విచారణకు అవసరమైన ఛార్జిషీటు దాఖల్లో ఎటువంటి జాప్యాలు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా ఆయా కేసులకు సంబంధించి జారీ చేయాల్సిన కుల ధ్రువీకరణ పత్రాలను త్వరితగతిన అందించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 247 కేసులు నమోదు అయ్యాయని ఆయన తెలిపారు. పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ ఇటీవల అయినవిల్లి మండలంలో ఎస్‌సి మహిళ అర్ధరాత్రి హత్యకు గురై చనిపోయిందన్నారు. ఆమె కుమార్తెకు ప్రభుత్వ పరంగా ఉద్యోగం ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుల విషయంలో అధికార యంత్రాంగం సత్వరమే స్పందిస్తూ న్యాయం చేకూర్చాలని సూచించారు. అదనపు ఎస్‌పి లతామాధురి మాట్లాడుతూ వివిధ కేసులకు సంబంధించి అండర్ ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి, వీలైనంత త్వరగా ఛార్జిషీట్లు దాఖలు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





జిల్లా స్థాయి సమావేశంలో అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ హిమాంశు శుక్లా



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న సివిల్ సప్లయిస్ డిఎం తులసి

పాఠశాలలకు సార్టెక్స్ రైస్

- పైలెట్ ప్రాజెక్టుగా మండపేట

ప్రజాశక్తి - మండపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపట్టిన ఫోర్టిఫైడ్ స్టీమ్డ్ సార్టెక్స్ రైస్ పైలట్ ప్రాజెక్ట్‌ను మండపేటలో అమలు చేస్తున్నట్లు సివిల్ సప్లయిస్ డిఎం కె.తులసి తెలిపారు. బుధ వారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలు, అంగన్‌వాడీల్లో మధ్యాహ్న భోజన పథకంలోని జగనన్న గోరుముద్దలో భాగంగా ఈ ప్రాజెక్టు చేపట్టారన్నారు. నేటి నుంచి 9 వేల మంది విద్యార్థులకు నెలరోజులపాటు ఈ బియ్యాన్ని ఆహారంగా అందిస్తారన్నారు. లబ్దిదారుల నుంచి సమగ్రమైన విశ్లేషణను సేకరించి ద్వారా ఈ పథకం యొక్క సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ జివి.సత్యవేణి, డిఎస్‌ఒ ఎ.పాపారావు, ఎంఎస్‌ఓ సుబ్బరాజు పాల్గొన్నారు. దీనిపై ఎంఇఒ కార్యాలయంలో డిఇఒ ఎన్‌వి.రవిసాగర్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఈ బియ్యం ముద్దగా కాకుండా విద్యార్థులు తినేందుకు ఆసక్తి చూపుతారన్నారు. గురువారం ఉన్నతాధికారులు పాఠశాలలను పరిశీలిస్తారన్నారు.

పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - రామచంద్రపురం

పేదల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఎంపిపి అంబటి భవాని అన్నారు. ఆమె బుధవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా తాడిపల్లిలో హెల్త్ క్లినిక్ ప్రారంభించారు. సచివాలయం పరిధిలో రెండు గ్రామాలు ఉంటే సచివాలయం ఉన్న గ్రామంలోనే ఈ క్లినిక్ ఉండాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని మంత్రి వేణు దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీంతో రెండు గ్రామాలకు ఈ క్లినిక్ ఉండే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. వెల్ల డాక్టర్ మమత అధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. 14 రకాల వరకు ల్యాబ్ పరీక్షలు నిర్వహించి 72 రకాల మందులను అందుబాటులో ఉంచుతారని తెలిపారు. సర్పంచ్ అచల రాజశ్రీ, యనమదల సహకార సంఘం త్రీ మెన్ కమిటీ చైర్మన్ పిల్లి బాలసుబ్రహ్మణ్యం, గనిరాజు, వి.శాంతి, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అంబటి భవాని

8వేల మంది మత్స్యకారుల ఉపాధికి గండి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎనిమిది వేల మంది మత్స్యకారుల జీవనోపాధికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బిసి సేన నియోజకవర్గం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధ వారం ఆయన మాట్లా డారు. కోటిపల్లి గోదావరి చెంతగల పాతకోట వద్ద గోదావరి నదిలో ఇసుక ర్యాంపు కోసం సుమారు 2 కిలోమీటర్లు అడ్డుకట్ట వేశారన్నారు. దీనివల్ల నియో జకవర్గంలో ఉన్న 8వేల మంది మత్స్యకారులు జీవనోపాధిని కోల్పోతున్నా రన్నారు. వెంటనే ఇసుక ర్యాంప్‌ను నిలిపేయా లన్నారు. సోమవారం స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై అధికారులు స్పందించి ఇసుక ర్యాంప్‌ను తొల గించాలని డిమాండ్ చేశారు. లేకుంటు ఉద్యమిస్తామన్నారు.



యాట్ల నాగేశ్వరరావు



అంగరలో పథకాలను వివరిస్తున్న ఎం ఎల్ సి తోట త్రిమూర్తులు

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ప్రజా సమస్యల పరిష్కరించేందుకు సిఎం జగన్ కృషి చేస్తున్నారని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని అంగరలో బుధవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ వాసా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ఇంటింటా పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జడ్‌పిటిసి సభ్యులు పుట్టపూడి వీరవెంకట సూర్యనారాయణ(అబ్బు), ఎంపిటిసి సభ్యులు మేడిశెట్టి దుర్గారావు, అడ్డాల శ్రీనివాస్, యర్రా వీరన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కృష్ణప్రసాద్, రాధమ్మ దంపతులకు సన్మానం

ప్రజాశక్తి - అమలాపురం

శ్రీశ్రీ కళావేదిక, కోనసీమ రచయితల సంఘం నూతన కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బిఆర్.కృష్ణప్రసాద్, రాధమ్మ దంపతులను బుధవారం స్థానిక సూర్యనగర్‌లో గల వారి స్వగృహంలో శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు , ప్రముఖ సాహితీవేత్త నల్లా నరసింహ మూర్తి, కోనసీమ రచయితలు సంఘం అధ్యక్షులు బివివి. సత్యనారా యణ ఘనంగా సన్మానించారు. వైద్య, ఆధ్యాత్మిక, సేవారంగంలో నిరంతరం సేవలందిస్తున్న డాక్టర్ కృష్ణప్రసాద్ రాధమ్మ దంపతులు సాహిత్య, సాంస్కృతిక రంగంలోనూ సేవలు అందించాలని కవులు నల్లా, బివివి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులు, కవులను తప్పక ఆదరిస్తామని తెలిపారు. శ్రీశ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేస్తున్న సాహితీ సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుర్రకథ కళాకారుడు కడలి సత్యనారాయణ, విత్తనాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



డాక్టర్ కృష్ణ ప్రసాద్ రాధమ్మ దంపతులను సన్మానిస్తున్న శ్రీశ్రీ కళావేదిక సభ్యులు



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ వ్యాపారులకు'

ప్రజాశక్తి - అమలాపురం

టిడిపి రాష్ట్ర పిలుపు మేరకు ఆ పార్టీ అమలాపురం నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు కంకటాల రాంబాబు అధ్యక్షతన, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రి రామస్వామి ఆధ్వర్యంలో బుధవారం 'ఇదేం ఖర్మ వ్యాపారులకు' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పట్టణంలో బంగారు దుకాణలు వీధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. దుకాణలు, వ్యాపారుల వద్దకు వెళ్లి కరపత్రాలు పంచారు. జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వస్తేనే రాష్ట్రం గాడిలో పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీసుభాష్‌చంద్రబోస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, జిల్లా అధికార ప్రతినిధి నల్లా స్వామి, జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, రాష్ట్ర వాణిజ్యవిభాగం కార్యనిర్వాహక కార్యదర్శులు బోనం బాబు, బోళ్ల వెంకటరమణ, గైక్వాడ్ దుర్గాప్రసాద్, చింతలపూడి సత్తిబాబు, బొర్రా వెంకటేశ్వరరావు, భాస్కర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలని మంత్రికి వినతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోనీ తొమ్మిదో వార్డులో డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని బిసి సంక్షేమ శాఖ మంత్రి వేణుకు పలువురు మహిళలు విన్నవించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన రామచంద్రపురం పట్టణంలోని తొమ్మి దవ వార్డులో ఆయన బుధవారం పర్యటించారు ఈ సందర్భంగా పలువురు మహిళలు పట్టణంలోని డ్రెయినేజీ సమస్య తరచూ తలెత్తుతుందని ఆయనకు తెలిపారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. దీనిపై మంత్రి స్పందించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పురపాలక సంఘం చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, చింతపల్లి నాగేశ్వరరావు, వాడ్రేవు సాయిప్రసాద్, కమిషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ కె.శ్రీకన్య స్థానిక కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

.50 ఏళ్ల తరువాత కలిసిన విద్యార్థులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారం పివిఆర్ హైస్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు 50 ఏళ్లకు మళ్లీ కలుసుకున్నారు. 1973-74 సంవత్సరాల పదో తరగతి విద్యార్థులు సుమారు వందమంది కలుసుకొని నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు కామేశ్వరరావు. శివన్నారాయణ. చెరుకు సూర్యనారాయణలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ ఎ.గజలక్ష్మి తెలిపారు. పెదపల్ల-3లో అంగన్‌వాడీ కార్యకర్త(ఒసి), సహాయకుల పోస్టులకు సంబంధించి బడుగువానిలంక-2లో బిసి-డి, మూలస్థాన అగ్రహారం- 8లో ఎస్‌సి, చొప్పెల్ల-7(ఎస్‌సి), చెముడులంక-5(ఒసి), మూలస్థాన అగ్రహారం-6(ఒసి) పోస్టులను భర్తీ చేయనున్నామన్నారు. అభ్యర్థులు స్థానిక వివాహితులై పదో తరగతి ఉత్తీర్ణత చెంది ఉండాలన్నారు. 2022 జులై 1 నాటికి 21 ఏళ్లు నిండి 35 ఏళ్లలోపు ఉండాలన్నారు. దరఖాస్తుతో పాటు విద్యార్హత, స్థానిక, కుల ధ్రువీకరణ పత్రంతో పాటు పుట్టిన తేదీ, ఆధార్ కార్డు నకళ్లను జతచేసి కపిలేశ్వరపురం ఐసిడిఎస్ కార్యాలయం పనివేళల్లో జనవరి 7లోపు అందించాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

పలువురికి పితాని బాలకృష్ణ పరామర్శ

ప్రజాశక్తి - కాట్రేనికోన

జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, ముమ్మిడివరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి పితాని బాలకృష్ణ మండలంలో పలువురుని బుధవారం పరామర్శించారు. చెయ్యేరులో ఇటీవల మృతి చెందిన పోలిశెట్టి వెంకట్రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. గెద్దనాపల్లికి చెందిన దంతులూరి దశరథ రఘురామ ఆంజనేయ వర్మ అనారోగ్యంతో మతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముమ్మిడివరం మండలం కాపు చింతలపూడి రాయుడువారి పాలెంకి చెందిన రాయుడు నాగేశ్వరి అనారోగ్యంతో మతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయన వెంట కాయలు బలరాం, అడప సాయి, పిల్లి గోపి, సంసాని పాండురంగ, మట్టపర్తి శంకర్, గిడ్డి రత్నశ్రీ, జక్కంపూడి కిరణ్ రాయుడు, రాయుడు శివ తదితరులు ఉన్నారు.

పరిశుభ్రమైన ఆహారాన్ని అందించండి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అంగన్ వాడి కేంద్రాలను శుభ్రంగా ఉంచి పిల్లలకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ సూచించారు. గొల్లవిల్లి పంచాయతీలోని నెం.103,114,112 అంగన్‌వాడీ కేంద్రాలను సర్పంచ్ బుధవారం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు పి.అన్నపూర్ణ, వి.భారతి, ఎన్.సిరిలకు పలు సూచనలు చేశారు. కేంద్రాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేటట్టు చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శి పరమట సాయిబాబు, జొన్నాడ చిన్ని తదితరులు ఆమె వెంట ఉన్నారు.



గల్లా రామును సన్మానిస్తున్న కార్మిక సంఘం నాయకులు

రాముకు ఘన సన్మానం

ప్రజాశక్తి - అయినవిల్లి

ఐదు దశబ్దాలుగా భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమానికి నిరంతరం శ్రమించిన రాము అంకితభావానికి విలువ కట్టలేనిదని వరసిద్ధి వినాయక ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దంగేటి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ముక్తేశ్వరంలో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్మికుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ భవన ఇతర నిర్మాణం రంగాల కార్మికుల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కార్మిక నాయకుడు గల్లా రాము తిరిగి రెండోసారి ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చీకురుమిల్లి పూర్ణ, వి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం.ప్రసాద్, సహాయ కార్యదర్శి రాయుడు నాగేశ్వరరావు, కోశాధికారి గూడపల్లి రాజబాబు, సభ్యులు ఎల్లమెల్లి దుర్గాప్రసాద్ గూడపల్లి శ్రీనివాస్, కుసుమ బిల్లీ పాల్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 12న పవర్ లిఫ్టింగ్ పోటీలు

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం- హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్‌లో జనవరి 12న జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను నిర్వహిస్తున్నామని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.కృష్ణపద్మరాజు, సెక్రటరీ వంటెద్దు వెంకన్ననాయుడు తెలిపారు. బుధవారం మీడియాకు వారు ఈ వివరాలను వెల్లడించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలకు అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ జిల్లా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. మెన్ నిభాగంలో 59, 66, 74, 83, 93, 105 105 కేజీలు, ఉమెన్ విభాగంలో కేటగిరీ మాస్టర్స్ విభాగంలో 74 కేజీల లోపు 74 కిలోల విభాగంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో దొమ్మేటి వెంకటరమణ, నార్ని శీను, గారపాటి చంద్రశేఖర్, చీకరుమల్లి కిరణ్‌కుమార్, మారే వీరేంద్ర, నగబేరి కష్ణమూర్తి, ముంగర ప్రసాదు, కోచ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మరోసారి సేవచేసే అవకాశం ఇవ్వండి

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-ఐ పోలవరం

మురమళ్ల జడ్‌పిహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం టి.గోవింద ఆధ్వర్యంలో ఎనిమిదో తరగతి విద్యార్థులు 85 మందికి ట్యాబ్‌లను జడ్‌పిటిసి సభ్యులు మదునూరి సతీష్‌రాజు చేతులమీదుగా బుధవారం పంపిణీ చేశారు. అలాగే రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన నడింపల్లి సూర్యవర్మకు రూ.6వేల విలువ చేసి స్పోర్ట్స్ కిటను అందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ జె.కృష్ణవేణి, వైస్ చైర్మన్ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ కాశీ రాజబాబు, దేవస్థానం చైర్మన్ పెన్మెత్స వాసురాజు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు **మండపేట :** మండలంలో కేశవరం జడ్‌పిహెచ్‌ఎస్‌లో 112 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె మండల చైర్మన్ అన్నందేవుల చంద్రరావు, ఎంపిటిసి సభ్యులు అన్నందేవుల కృష్ణ, వార్డు మెంబర్లు అల్లంపల్లి కిశోర్, కొప్పిరెడ్డి ప్రసాద్, తుపాకుల ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం : పేద పిల్లలు కూడా పెద్ద చదువులు చదివేందుకు సిఎం జగన్ కృషి చేస్తున్నారని జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు అన్నారు. భీమనపల్లి శ్రీ శిరంగు రంగనాయకమ్మ జడ్‌పి ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్‌ఎం ఎస్.సత్యకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేవారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెయ్యల రాజ్‌కుమార్, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ శిరంగు సత్తిరాజు, పిఎంసి చైర్మన్ సబ్బతి జ్యోతి, వైస్ చైర్మన్ మానే నరసింహమూర్తి, నాయకులు జంపన బాపిరాజు,రాయపురెడ్డి నాగు పాల్గొన్నారు. గోపవరం, చల్లపల్లి, వాసాలతిప్ప, ఎస్.యానాం పాఠశాలల్లోనూ జడ్‌పిటిసి సంపదరావు ట్యాబ్‌లను అందించారు. **అమలాపురం రూరల్ :** చింతలపూడి జడ్‌పిహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం విజయకుమారి అధ్యక్షతన సర్పంచ్ నక్క రాజారత్నవాణి ఆధ్వర్యంలో జడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరిరామ్‌గోపాల్ విద్యార్థులకు ట్యాబ్‌లను అందించారు. మండల కో-ఆప్షన్ సభ్యుడు మొసలి స్పర్జన్‌రాజు , ఎంపిటిసి సభ్యులు పరమట నాగమణి, సర్పంచ్ పరమట శ్యామ్‌కుమార్, ఎస్‌ఎంసి చైర్మన్ కుంచె ఏడుకొండలు పాల్గొన్నారు.

కార్మికులకు నూతన దుస్తులు అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మడికి పంచాయతీ కార్మికులకు, పారిశుధ్య సిబ్బందికి సర్పంచ్ ఉండ్రాజపు లక్ష్మీమౌనిక ఆధ్వర్యంలో నూతన దుస్తులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులతో పాటు పారిశుధ్య సిబ్బంది మొత్తం 14 మందికి రూ. 20వేల విలువ చేస్తే దుస్తులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చెక్కపల్లి ప్రసాద్, కంప్యూటర్ సతీష్, కూడెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు



పనులను పరిశీలిస్తున్న ఎంపిపి శ్రీనివాస్ తదితరులు

భవన నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - మండపేట

మండలంలోని కేశవరం జడ్‌పి పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణపనులను ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని త్వరితగతన పనులు పూర్తిచేయాలన్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, పలుకూరి వెంకన్నబాబు, శ్రీనివాస్, జి.సత్తిబాబు పాల్గొన్నారు.

అర్తమూరు రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని అర్తమూరు రామవరం రోడ్డుకు అధికారులు మరమ్మతులు చేపట్టారు. ఈ రోడ్డు పాడై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆర్అండ్‌బి శాఖ ఆధ్వర్యంలో రూ1.70 కోట్లతో మరమ్మతు పనులు చేపడుతున్నామని ఎఇఇ రాంబాబు తెలిపారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - మండపేట

కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఎఐసిసి సభ్యులు కామన ప్రభాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత గాంధీ చిత్రపటానికి కాంగ్రెసు నాయకులు కాకి సూరిబాబు, కామన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను కామన ఎగురవేశారు. కామన మాట్లాడుతూ దేశ అభివద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంస్కరణలను తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూనె మాచర రావు, మగ్గం జాకబ్ రాజు, కొడవళ్ళ సుబ్బారావు ముగ్గళ్ల శ్రీను, పి. సుబ్బారావు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - మండపేట

మహిళ అదృశ్యంపై స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పదో వార్డుకు చెందిన వివాహిత మారుమూడి సురేఖకు శివతో వివాహం జరిగింది. ఈనెల 27వ తేదీన సాయంత్రం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. బంధువులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ తెలియలేదు. దీంతో ఆమె తండ్రి సుబ్బరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.అప్పారావు తెలిపారు.

సత్యదేవునికి రూ.1.84 కోట్ల ఆదాయం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారికి హుండీల లెక్కింపుగా ఆదాయం రూ.1,84,88,599 లభించింది బుధవారం కొండ పైన దేవస్థానం ఇ.ఒ. ఎన్.వి.ఎస్ ఎన్ మూర్తి, చైర్మన్ ఐ.వి. రోహిత్ సమక్షంలో దేవస్థానం అధికారులు 26 రోజుల్లో వచ్చిన హుండీల ఆదాయం లెక్కించారు. కరెన్సీతో పాటుగా 43 గ్రాములు బంగారం 30 గ్రాములు వెండి ఇంకా వివిధ దేశాలకు చెందిన కరెన్సీ లభించింది కార్యక్రమంలో ఏసీ రమేష్ బాబు వివిధ విభాగాల ఏ ఈవోలు ఇంజనీరింగ్ అధికారులు,బి.ఆర్.ఓ డి.వి.ఎస్ కృష్ణారావు, వ్రత పురోహితులు శ్రీవారి సేవకులు సిబ్బంది పాల్గొన్నారు



ఇఒ, చైర్మన్ సమక్షంలో హుండీల ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

ఇక రత్నగిరిపై ఉచిత కేశ ఖండన

- 'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానం రత్నగిరిపై కేశఖండన శాల నిర్వాహకులు తలనీలాలు సమర్పించే తమ నుండి గుండుకు 50 రూపాయలు డిమాండ్ చేస్తున్నారని సోమవారం అధికారులు నిర్వహించిన డయల్ యువర్ ఇఒ కార్యక్రమంలో "మంగో కొంతమంది భక్తులు ఫిర్యాదు చేసిన అంశంపై" ప్రజాశక్తి దినపత్రికలో 'గుండు గీయించు కుంటే 50 ఇవ్వాల్సిందేనని వార్త ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే. దీనిపై దేవస్థానం అధికారులు స్పందించారు. ఆరోజు నుండి కొండపైన తలనీలాలు (గుండు) సమర్పించుకునే వారు ఎవరైనా కేశ ఖండన నిర్వాహకులకు ఎటువంటి డబ్బులు ఇవ్వనవసరం లేదని, కొండపైన దేవస్థానం అధికారులు మైకుల్లో ప్రచారం చేస్తున్నారు. అంతేకాక ప్రజాశక్తి లో వచ్చిన వార్తపై రాష్ట్ర దేవాదాయశాఖ కమిషన్ హరి జవహర్ లాల్ కూడా దేవస్థానం అధికారులు ను వివరణ కోరినట్లు తెలిసింది. .ఇటువంటి కొండపైన భక్తులు కేశఖండన శాల నిర్వాహకులు ఎవ్వరికి డబ్బులు ఇవ్వనవసరం లేదని ప్రచారం చేస్తున్నారు. ... ఆ సత్యదేవునికే ఎరుక..!

మరిడమ్మ హుండీల ద్వారా రూ 4.36 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం


పెద్దాపురం మరిడమ్మ ఆలయ హుండీలను బుధవారం లెక్కించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామ్మోహన్‌రావు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 18 నుండి ఈనెల 27వ తేదీవరకు 132 రోజులకు సంబంధించిన హుండీల ఆదాయాన్ని లెక్కించారు. దేవాదాయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ పెద్దాపురం డివిజనల్ ఇన్స్పెక్టర్ చల్లా ఉదయ బాబు నాయుడు, కాకినాడ శ్రీ భీమ లింగేశ్వర స్వామి దేవస్థానం ఇ.ఒ. ఎంఎం వీరభద్రరావుల సమక్షంలో హుండీలను తెరిచి లెక్కించగా రూ 4,36,627 ఆదాయం సమకూరిందన్నారు. కార్యక్రమంలో పోలీసులు, వీఆర్వో, సిబ్బంది, శ్రీనివాస భక్తమండలి, సాయి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- రైతులు ఆందోళన చెందొద్దు : డిఎం పుష్పమణి

ప్రజాశక్తి - కోటనందూరు

తుపాను ప్రభావంతో తడిసిపోయిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని సివిల్ సప్లయిస్ డిఎం అధికారిని పుష్ప మణి రైతులకు భరోసా ఇచ్చారు. దళారీలకు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతులకు లేదని రైతు కష్టపడి పండించిన ప్రతి ధాన్యపు గింజను తడిసిన ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. కోటనందూరు మండలంలో అధిక వర్షాల వల్ల వరి పంట అధికంగా తడిసిపోవడంతో ధాన్యము జింక బద్దలై పోవడం వల్ల రైస్ మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ఇబ్బందులు పడుతుండడంతో వల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లై అధికారి డిఎం పుష్పమణి బుధవారం నాడు మండల కేంద్రమైన ఎంపీ డీవో కార్యాలయంలో మిల్లర్లతోను ప్రజాప్రతినిధులతోను, రైతులతోను అత్యవసర సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పుష్ప మణి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ తడిసిన ధాన్యాన్ని రైతు వద్ద నుంచి కొనుగోలు చేయాలని రైతులకు మిల్లర్లను సమన్వయం చేస్తూ ఆదేశాలను జారీ చేశారు. సమావేశంలో ఎంపిపి ఎల్. శ్రీనివాస్, వ్యవసాయ మండల అడ్వైజర్ కమిటీ చైర్మన్ సుర్ల రాజు, లంక ప్రసాద్, ఆర్డిఒ సీతారామ రావు, ఇన్చార్జ్ తహశీల్దార్ ఎస్. కిరణ్ కుమార్, ఏవో చంద్రశేఖర తదితరులు పాల్గొన్నారు.



డ్రైవర్ శ్రీనివాసరావును అభినందిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ ఎం రవీంద్రనాథ్ బాబు

ఆర్‌టిసి డ్రైవర్‌కు సత్కారం

- పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం సాధించిన శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కాకినాడ

వివిధ పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్న కాకినాడ ఆర్‌టిసి డిపోకు చెందిన డ్రైవర్ మండపల్లి శ్రీనివాసరావును కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు, జిల్లాస్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బుధవారం కలెక్టరేట్‌లో సత్కరించారు. ఈ ఏడాది నవంబర్‌లో నేపాల్‌లో జరిగిన ఎస్‌బికెఎఫ్ 7వ అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పవర్ లిఫ్టింగ్ 150 కేజీల విభాగంలో 450 కిలోల బరువు ఎత్తి బంగారు పతకం సాధించినట్లు శ్రీనివాసరావు తెలిపారు. శ్రీనివాసరావు భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొనేందుకు వీలుగా ఉద్యోగ బాధ్యతలను మార్చాలని, ప్రాక్టీస్ కోసం ఎక్విప్‌మెంట్ అందజేయాలని, అదే విధంగా ఇంటి స్థలం మంజూరు చేయాలంటూ జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు భద్రం మాస్టారు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

రోడ్లపై పందులు తిరిగితే చర్యలు

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలో పందులు బహిరంగంగా తిరిగితే చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ కృష్ణ మూర్తి, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ లు పందుల పెంపకం దారులను హెచ్చరించారు. బుధవారం సాయంత్రం చైర్మన్ చాంబర్‌లో పందుల పెంపకం దారులతో సమావేశం నిర్వహించారు. చైర్మన్ అరుణ కృష్ణ మూర్తి, వైస్ చైర్మన్ మోజెస్ లు మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ చూసినా పందులు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు, దీంతో పలువురు రోగాల బారిన పడుతున్నారని, పందులు బయట సంచరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. దీనిపై పందుల పెంపకం దారులు మాట్లాడుతూ పందులు పెంపకానికిందుకు తమకు ఊరు చివర స్థలం కేటాయించాలని, అలా చేస్తే పందులను ఆ ప్రాంతానికి తరలిస్తామన్నారు. దీనిపై మోజెస్ మాట్లాడుతూ ప్రస్తుతం స్థలం ఇవ్వలేమని, ఎవరి సొంత స్థలాల్లో వారు ఉంచాలని 10 రోజుల తరువాత పందులు బయట కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ద్రాయుణుమ్ అహ్మద్, శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్, వైసీపీ నాయకులు నమ్మి శ్రీను, రెడ్డి శ్రీ వాసు, చిట్టిమాని శ్రీను పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల పూర్తికి ఆదేశం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె. రమేష్ బుధవారం సాయంత్రం గృహ నిర్మాణ ప్రగతిపై సమీక్షించారు. కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేకాధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా కొమరగిరి లో జరుగుతున్న జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న 1569 ఇళ్లకు సంబంధించి అధికారులకు సూచనలు ఇచ్చారు. బేస్మెంట్ స్థాయి పూర్తయిన ఇళ్లను తదుపరి నిర్మాణ ప్రక్రియ పై, బ్యాంక్ లింకేజీ పై దృష్టి పెట్టాలని కోరారు.. స్వయం సహాయక సంఘాల సభ్యులుగా ఉన్న గృహ నిర్మాణ లబ్ధిదారులకు రూ. 35 వేల చొప్పున బ్యాంకు లింకేజీ రుణాలు ఇప్పించే దిశలో ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 4283 మందికి బ్యాంకు లింకేజ్ అందించిన, మరో 5409 మందికి మంజూరు కావలసి ఉందని చెప్పారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం. ఏసుబాబు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టిపిఆర్ఒ మానె కృష్ణమోహన్, పలువురు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ఆదిత్య ఫార్మసీ కళాశాలకు ఎన్ఎఎసి -ఎ గుర్తింపు

ప్రజాశక్తి -గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య క్యాంపస్ నందు గల ఆదిత్య ఫార్మసీ కళాశాలకు నాక్ (నాక్ - ఎ)గుర్తింపు లభించినట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేశారు. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ వారు కళాశాలలో గల ల్యాబ్,లైబ్రరీ, ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది మౌలిక సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించిన త్రిసభ్య బృందం సిఫారసు మేరకు ఆదిత్య ఫార్మసీ కళాశాలకు ఈ గుర్తింపు లభించినట్లు తెలిపారు. తమ కళాశాలకు 3.06/4.0 తో గుర్తింపు రావడం ఆనందదాయకమని అందుకు కృషిచేసిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎమ్.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సతీష్ కుమార్, డాక్టర్ కె.రవిశంకర్ పాల్గొన్నారు.



గురుబ్రహ్మ అవార్డు అందుకుంటున్న ప్రసాద్

నృత్యకారుడు ప్రసాద్‌కు గురుబ్రహ్మ అవార్డు

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతి మహతి ఆడిటోరియంలో కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన ప్రముఖ కూచిపూడి నత్య కళాకారుడు అలమండ ప్రసాద్ కు శ్రీగురు బ్రహ్మ అవార్డు - 2022 ఇచ్చి ఘనంగా సత్కరించి అభినందించారు. తిరుపతిలో ఆర్ట్ కళా సాంస్కృతిక ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన అదివో అల్లదివో నత్య ఉత్సవాలలో ప్రసాద్ హాజరై కూచిపూడి నత్య ప్రదర్శన ఇచ్చి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రసాద్ నత్య ప్రదర్శనకు అభినందిస్తూ శ్రీ గురుబ్రహ్మ అవార్డు 2022 ను విజయవాడ నాని సేవాదళ్ నిర్వాహకులు ఆకుమళ్ల నాని మ్యూజిక్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం మునిరత్నం, మహతి ఎలక్ట్రికల్ ఇంజనీర్ వి.దొరస్వామి అందజేసి దుశ్శాలువాతో మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నత్యకారుడు ప్రసాద్‌ని పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు సత్యం సంస్థల ప్రతినిధులు పారిశ్రామికవేత్తలు కళాకారులు అభినందించారు.



ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ప్రభావతి

ప్రభావతికి ఉత్తమ సేవా పురస్కారం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

గాయత్రీ వాకర్స్ క్లబ్ ద్వారా ఉత్తమ సేవలు అందిస్తున్న స్వర్ణదాత ఎం.ప్రభావతికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఇటీవల నెల్లూరులో జరిగిన అంతర్జాతీయ వాకర్స్ సంఘ సదస్సులో ఈ పురస్కారాన్ని గజల్ శ్రీనివాస్ అందజేశారు. అంతర్జాతీయ వాకర్స్ సంఘ అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గాయత్రి వాకర్స్ క్లబ్ ద్వారా వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, వాకర్స సంఘానికి విరాళాలు సేకరించిన సందర్భంగా ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - కోటనందూరు

గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు తుని పట్టణ సిఐ ఎం.నాగ దుర్గారావు తెలిపారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన వీరప్ప ఏజెన్సీ ప్రాంతమైన చింతపల్లి నుండి బొలోరో వాహనంలో గంజాయి తరలిస్తుండగా బుధవారం సాయంత్రం తుని సమీపంలో సీతారాంపురం వద్ద అదుపులోకి తీసుకున్నా మన్నారు. సుమారు 80 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని, బొలెరో వాహనాన్ని సీజ్ చేశామన్నారు. గంజాయి విలువ రూ.లక్షా 60 వేలు విలువ ఉంటుందని అన్నారు. ఈ దాడిలో ఎస్ఐ ఏ.సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికుల రిలే దీక్షలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు ఏలేశ్వరం డిపో ఎదుట రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో అధ్యక్ష కార్యదర్శులు కెఎస్‌కె రావు, కేత్రిమూర్తులు మాట్లాడుతూ ఓటీలు చెల్లించనటువంటి డ్యూటీలను స్పెషల్ ఆఫ్ డ్యూటీలుగా మార్చాలని, కేంద్ర కార్యాలయం ఇచ్చిన 1/19 సర్క్యులర్ అమలు చేయాలని, ఎనిమిది గంటల పని దినాలను కచ్చితంగా పాటించాలని, మహిళ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో జి ఏ రాజు, ఎస్ వి రమణ, కె వి రావు, చింతపల్లి సతీష్, ఎడిసి చెన్నారావు, పల్లి వీరబాబు, రంగంపేట శ్రీను పాల్గొన్నారు.

యుటిఎఫ్ సంక్షేమ పథకం చెక్కు అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వరహాలయ్యపేటలోని యాసలపు సూర్యారావు భవనంలో యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం కీర్తిశేషులు ఎం సీతామహాలక్ష్మి సంస్మరణ సభ నిర్వహించారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు యు సూర్య నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎంపీపీ పెంకే సత్యవతి, జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సభలో సీతా మహాలక్ష్మి మతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం ఎంపీపీ సత్యవతి, జడ్పీటీసీ సూరిబాబు,యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి ప్రభాకర్ వర్మలు ఆమె కుటుంబ సభ్యులకు రూ.3 లక్షలు యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథక సంఘీభావ చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కుటుంబ సంక్షేమ పథకం ప్రధాన కార్యదర్శి జి గోవిందరాజులు,పెద్దాపురం మండల విద్యాశాఖ అధికారి పీవీ సత్యనారాయణ,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి చంద్రశేఖర్,జిల్లా కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ కె ఎస్ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

టవర్ నిర్మాణానికి స్థల సేకరణ

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని రాఘవపట్నం. జల్దాం. మాతియ్యా పేట. ఎస్ పైడిపాల తదితర గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణానికి స్థల సేకరణ నిమిత్తం తహశీల్దార్ ఎల్.శివకుమార్ పర్యటించారు. ఆయా గ్రామాల్లో కమ్యూనికేషన్ ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని సెల్ టవర్ నిర్మాణం చేపట్టనున్నట్టు ఒక ప్రకటనలో తహశీల్దార్ శివకుమార్ తెలిపారు.

జెఎన్‌టియుకెలో సిహెచ్‌ఎస్‌ఎన్ 3వ అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి- కాకినాడ

జెఎన్‌టియుకె ప్రాంగణంలో జెఎన్ టియుకె, విశాఖపట్నం ఇనిస్టిట్యూట్ ఆఫ్ బయో ఇన్ఫర్మాటిక్స్ అండ్ కంప్యూటేషనల్ బయాలజీ (ఐబిసిబి), ప్రొఫెసర్ సిహెచ్‌ఎస్‌ఎన్ రీసెర్చ్ ఫౌండేషన్, హైదరాబాద్‌లోని బయో యాక్సిస్ డిఎన్ఏల సంయుక్త ఆధ్వర్యంలో ప్రొఫెసర్ సిహెచ్. సత్యనారాయణ సంస్మరణార్థం కంప్యూటర్ విజన్, హైపెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, స్మార్ట్ డివైజస్ అండ్ నెట్వర్క్స్ (సిహెచ్ ఎస్ఎన్-2022) అను అంశంపై మూడవ అంతర్జాతీయ సదస్సు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు బుధవారం సెనేట్ హాలులో నిర్వహించిన ప్రారంభ సదస్సులో ముఖ్యఅతిథిగా ఉపకులపతి జివిఆర్.ప్రసాద రాజు, విశిష్ట అతిథులుగా జెఎన్ టి యుకె విశ్వవిద్యాలయం మొదటి ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం అప్పారావు, అమెరికాలోని ఆన్‌లైన్ వీసా సిఇఓ డాక్టర్ జాన్ కె. వెల్లీ, అమెరికాలోని వాల్డెన్ యూనివర్శిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ రఘు బి.కొర్రపాటి, యూనివర్శిటీ టెక్నికల్ మలేషియా మెలాకా సీనియర్ లెక్చరర్లు డాక్టర్ వరూషియా యాషిన్, డాక్టర్ జురాయిదా, డాక్టర్ జహేరా, ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ రుచికా మల్హోత్రా హాజరయ్యారు. జెఎన్ టియుకె రిజిస్ట్రార్ ఎల్. సుమలత కాన్ఫరెన్స్ జనరల్ ఛైర్‌గా వ్యవహరించగా, డిఎంసి స్పెషల్‌ఆఫీసర్ ప్రొఫెసర్ ఏ.ఎస్.ఎన్. చక్రవర్తి సదస్సుకు కన్వీనర్‌గా వ్యవహరించారు. ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి జెఎన్ టియుకెలో సిఎస్‌ఈ విభాగంలో ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ కోర్సులను ప్రారంభిస్తారన్నారు. ఈ విద్యా సంవత్సరంలో సైబర్ సెక్యూరిటీలో ఎంటెక్ కోర్సును ప్రారంభించామన్నారు. జెఎన్టీయుకె తొలి ఉపకులపతి అల్లం అప్పారావు ప్రస్తుతం ట్రాన్స్ డిసిప్లినరీ విధానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యుజి స్థాయిలోనే విద్యార్థులు పేపర్లు రాసేలా వారిని ప్రోత్సహించాలని యూనివర్శిటీ అధికారులను కోరారు. వాల్డెన్ యూనివర్శిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ రఘు బి. కొర్రపాటి పరిశోధనలో ఐదు అధ్యాయాల నమూనా గురించి ఆయన వివరించారు. ఆన్‌లైన్ వీసా సిఇఓ డా.జాన్ కె.వెల్లీ మాట్లాడుతూ అన్ని రంగాలలో కృత్రిమ మేధ ఉపయోగంపై వివరించారు.

రిజిస్ట్రార్ ఎల్.సుమలత మాట్లాడుతూ వివిధ దేశాల నుండి సిహెచ్‌ఎస్‌ఎన్-2022 సదస్సుకు 160 పరిశోధనా పత్రాలు వచ్చాయని, వీటిలో 44 పత్రాలను స్ప్రింగర్ జర్నల్ ప్రచురించడానికి అంగీకరించినట్లు తెలిపారు. పబ్లికేషన్స్, పేటెంట్లు, ప్రాజెక్టు, పిహెచ్ఐ.లలో గణనీయమైన కృషి చేసిన ఉత్తమ మహిళా పరిశోధకులు, యువ పరిశోధకులను ఆమె అభినందించారు. మలేషియాలోని యూనివర్శిటీ టెక్నికల్ మలేషియా మెలాకా సీనియర్ లెక్చరర్లు వరూ షియా యాషిన్, జురాయిదా, జహేరా, ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ రుచికా మల్హోత్రా, థాయిలాండ్ లోని హహిడోల్ యూనివర్శిటీ నుండి డాక్టర్ వోరపన్ కుసకున్నిరన్, ఇండోనేషియాలోని మాతరం యూనివర్శిటీ నుండి విజయ సుత తదితరులు వివిధ అంశాలపై ప్రసంగించారు. అనంతరం సావనీర్ ఆఫ్ కాన్ఫరెన్సును, దివంగత ప్రొఫెసర్ సత్యనారాయణ సంపాదకత్వంలోని మూడు పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. బెంగుళూర్ రేవా విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ కుమార్ రాజా, విఐటి అమరావతి నుండి డాక్టర్ సాయి చందన, డాక్టర్ హరి కిరణ్, డాక్టర్ సయ్యద్ ముజ్జాహుల్ బాషాలకు ఉత్తమ పరిశోధక అవార్డులను, ఉత్తమ మహిళా పరిశోధకురాలిగా హైదరాబాద్ లోని గోకరాజు రంగరాజు కళాశాలకు చెందిన డాక్టర్ సుష్మిత వల్లీకి అతిథులు అవారుడ్లను ప్రదానం చేశారు. ఈ సదస్సులో జెఎన్టియుకె డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, పరిశోధక, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ సత్యనారాయణ సంపాదకత్వంలో పుస్తకాలను ఆవిష్కరిస్తున్న విసి ప్రసాద్ రాజు ముఖ్య అతిథులు

పారదర్శక పాలనే జగన్ లక్ష్యం



ప్రమాణం చేస్తున్న మార్కెట్ కమిటీ కార్యవర్గం

ప్రజాశక్తి - గండేపల్లి

అన్ని వర్గాలకు సముచిత స్థానం అందిస్తూ పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉన్నారని రాష్ట్ర మార్కెటింగ్ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. జడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జనపరెడ్డి సుబ్బారావు అనే బాబు మరో పదహారు మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమంగా భావించి ముఖ్యమంత్రి జగన్ సుమారు 75 శాతం నిధులను వ్యవసాయ రంగానికి కేటాయిస్తున్నారన్నారు. శాఖా పరంగా జగ్గంపేట నియోజకవర్గానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ 50 లక్షల మంది రైతులు ఉండగా నేడు సుమారు 85 శాతం కౌలు రైతులు పంటలు పండిస్తున్నారని వారిని ఆదు కోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ నేడు ఎన్నికలు జరిగినా 175 కి 175 సాధించే విధంగా జగన్ పాలన సాగుతుందన్నారు. కురసాల కన్నబాబు మాట్లాడుతూ వాలంటీర్లు, గృహసారధులు, కన్వీనర్లు, మండల, జిల్లా రాష్ట్రస్థాయి కమిటీలతో వచ్చే ఎన్నికల్లో 175కి 175 సాధించడం తథ్యమన్నారు. ఎంఎల్ఏ చంటి బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతిపక్షానికి అవకాశం లేకుండా పారదర్శకంగా పాలన సాగిస్తున్నామని పార్టీ, కులం, మతం, ప్రాంతం, బేధాలు లేకుండా జగన్ రెడ్డి అందించిన పథకాలే తమ విజయానికి నాంది పలుకుతాయన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, రాష్ట్ర పెరికి సంఘం చైర్మన్ పురుషోత్తం గంగాభవాని, మండల అధ్యక్షులు, కమిటీల డైరెక్టర్లు, గండేపల్లి జడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, మండల పార్టీ అధ్యక్షులు కందుల చిట్టిబాబు, గ్రామ సర్పంచ్ మురారి గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్‌లు, మండల యువ నాయకులు జాస్తి వసంతం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై చర్చకు సిద్ధం

- యనమలకు... మంత్రి దాడిశెట్టి సవాల్

ప్రజాశక్తి - కోటనందూరు

రాష్ట్రం అప్పుల పాలు అయిపోయిందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చలకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని యనమల రామకష్ణుడు అనడం హాస్యాస్పదమని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. బుధవారం తుని పట్టణంలో మర్చంట్ అసోసియేషన్ జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాజా మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై చర్చికి నేను సిద్ధమని ప్లేసు టైము మీరే డిసైడ్ చేయాలని యనమల రామకృష్ణుడికి మంత్రి రాజా సవాల్ విసిరారు. చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజల నుండి పనుల రూపంలో వసూలు చేసిన వేలాది కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని చంద్రబాబు నాయుడు ఎల్లో మీడియా, ఆయన అనుచరులకు దోశ పెట్టారని, నీరు చెట్టు పథకం ద్వారా కూడా పనులు చేయకుండానే 25 కోట్ల రూపా యలు బిల్లులు పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లించింది అని గుర్తు చేశారు.100 కోట్ల ఖజానాతో జగన్ ప్రభుత్వానికి చంద్రబాబు నాయుడు అప్పగించారని అన్నారు. మూడున్నర సంవత్సరాల పరిపాలనలో నాడు నేడు, విద్య ఆరోగ్యం, నవరత్నాల అమలు పథకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం 1.30 కోట్ల రూపాయలు ప్రభుత్వం అప్పు చేసిందని ఆయన అన్నారు. జగన్ పాలన ప్రజలు చూపిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా చంద్రబాబు, యనమల చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో తుని పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ ఏలూరు సుధా రాణి బాబు, మచ్చంట అసోసియేషన్ కుసుమంచి సుబ్బరాయుడు, అనిశెట్టి సూర్యచక్ర రెడ్డి, పామర్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దాడిశెట్టి రాజా

మురిసిన ఇన్నోవేషన్ ఫేయిర్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె ప్రాంగణంలో జెఎన్టియుకె డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఏర్పాటుచేసిన ఇన్నోవేషన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ బుధవారంతో ముగిసింది. అలూమ్ని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ జి.వి.ఆర్. ప్రసాద రాజు, అతిథులుగా రెక్టార్ ప్రొ. కెవి.రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలతలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఐఎస్టి, డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ డైరెక్టర్ ప్రొ.ఏ.గోపాలకష్ణ అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల నుండి 175 నమూనాలను ప్రదర్శించినట్లు డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ డైరెక్టర్ ప్రొ.ఏ. గోపాలకష్ణ తెలిపారు. ప్రదర్శనలో ఉత్తమ నమూనాలకు బహుమతులను అంద జేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి ప్రభుత్వ హయాంలోనే హార్బర్ మంజూరు

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 300 కోట్లతో హార్బర్ నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ, ప్రభుత్వం మారడంతో హార్బర్ పనులు. నిలిచిపోయాయని అనిపితాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ న్ వర్మ అన్నారు. కొత్తపల్లి మండల ఉప్పాడ హార్బర్ ను మత్స్యకారుల నాయకులతో కలిసి బుధవారం సందర్శించి, హార్బర్ ప్రస్తుత స్థితిగతులు కోసం తెలుసుకున్నారు అనంతరం వర్మ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో అతి గతి లేని ఉప్పాడ హార్బర్ నిర్మాణం, సీఎం జగన్ శంకుస్థాపన చేసి రెండేళ్లయినా అడుగు కూడా ముందుకు కదలని హార్బర్ నిర్మాణం, 442 కోట్ల అంచనా వ్యయంతో రెండేళ్ల కిందట సీఎం జగన్ శంకుస్థాపన చేశారని. ఇప్పటికీ 10 శాతం కూడా పూర్తి కాకపోవడంతో హార్బర్ నిర్మాణం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. హైదరాబాద్ కు చెందిన ఎం.ఆర్.కె.ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీ ఉప్పాడ హార్బర్ నిర్మాణ కాంట్రాక్టు, కొత్తగా నిర్మించే మరో మూడు హార్బర్ పనులు కాంట్రాక్టు కట్టబెట్టడంతో పనులు సాగడం లేదన్నారు. ప్రస్తుతం ఈ కంపెనీ నెల్లూరులోని జువ్వలదిన్నె హార్బర్ నిర్మాణం చేపడుతున్న అది పూర్తయిన తర్వాత గాని ఇటువైపు రావడానికి కాంట్రాక్టర్, ఇష్టపడటంలేదని ఆరోపించారు. ఈ ఏడాది జనవరిలో అమరావతి నుంచి వచ్చిన ఐఏఎస్ అధికారులు, హార్బర్‌ను పరిశీలించి 2023 మార్చినాటికి అర్బన్ పూర్తి చేస్తామని గొప్పలు పలికి వెళ్లారన్నారు. కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, మేరుగు భూషణం, చొక్కా దావీద్, చోడిపల్లి ప్రసాద్, సీకోటి నానాజీ, ఒసిపల్లి అప్పన్న, తిక్కాడ తాతారావు, సురాడ శ్రీను, అప్పారావు, మేరుగు తాతారావు, బొందు జగన్నాథం, మత్స్యకారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరంలో వివిధ పాఠశాలలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు బుధవారం ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అనంతరం సాయి వేదిక కళ్యాణ మండపంలో గ్రామ వాలంటీర్లు పార్టీ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పరిశీలకులు కుడుపూడి భరత్ చైర్ పర్సన్ అలమండ సత్యవతి, జడ్పిటిసి నీరుకొండ రామకుమారి, ఎంపీటీసీలు కౌన్సిలర్లు, సర్పంచులుపాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలం ఇంజరం, పిల్లంక ,సుంకరపాలెం, పటవల ప్రభుత్వ పాఠశాలలో ఎంపిపి సునీత విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఇంజరంలో101, పిల్లంకలో 28 సుంకరపాలెంలో 31 పట వల హైస్కూల్లో 70 ట్యాబ్‌లు అందించారు. జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, వైస్ ఎంపిపి ధూళిపూడి నాగేంద్రప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు లంకె చంద్రావతి, మాచరరావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **యు. కొత్తపల్లి** మండలం కొమరగిరి జడ్‌పి హైస్కూలు చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు 68 మందికి అలాగే ఐదు ఉపాధ్యాయులకు వైసిపి నాయకుడు నక్క శ్రీనివాసరావు, హైస్కూల్ కమిటీ వై చైర్మన్ కే వరలక్ష్మి ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

ఉద్యోగుల సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి వివిధ రూపాల పోరాటాలను నిర్వహిస్తున్నట్లు ఏపీ జిఇఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆస్కరరావు అన్నారు. ఇటీవల విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశంలో ఆస్కారరావు రాష్ట్ర అధ్యక్షునిగాను ఏలేశ్వరానికి చెందిన కె.భాస్కరరావు రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నిక కావడంతో బుధవారం సంఘం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ఎంవివి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక లారీ ఓనర్స్ భవన్‌లో వారిని వైద్య ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్తిపాడు తాలూకా వైద్య ఉద్యోగుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. ప్రత్తిపాడు తాలూకా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్‌వి రమణ, సత్యవేణి, ఉపాధ్యక్షులుగా బిబిఆర్ ప్రసాద్, అప్పారావులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో తిరగటి వీరన్న, సిహెచ్‌ఓ మాణిక్య కుమారి, ఏసుబాబు, జగదీష్ స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలు వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధ పాఠశాలలో నిర్వహిస్తున్న, భౌతిక, గణిత, జీవశాస్త్రం ఉపాధ్యాయులకు కాకినాడ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆన్లైన్ శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. శిక్షణకు 105 మంది ఉపాధ్యాయులు పాల్గొనగా చివరి రోజు ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా సైన్స్ అధికారి వినీల్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగస్త్య సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థి సంపూర్ణ వికాసం కోసం, క్రియాధారిత విద్యను ప్రోత్సహించే విధానంలో భాగంగా ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సంస్థ ద్వారా కుప్పం వేదికగా విజ్ఞాన శాస్త్ర అభివద్ధిలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కోనసీమ జిల్లా సైన్స్ అధికారి జి.సుబ్రమణ్యం, కాకినాడ జిల్లా బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాస రావు, అగస్త్య శిక్షణ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నాగరాజు, మంజునాథ తదితరులు పాల్గొన్నారు.